క్లుప్తంగా

గోశాల ప్రారంభం

వల్లూరు : కడప–తాడిపత్రి ప్రధాన రహదారి పక్కన మండలంలోని కట్ట బస్టాపు వద్ద వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం బ్రాహ్మణి గోశాలను ప్రారంభించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి, దువ్వూరు మండలంలోని చల్లబసాయపల్లె ముక్తిదామం గోశాల నిర్వాహకులు విజయభాస్కర్‌రెడ్డిల చేతుల మీదుగా పూజలు నిర్వహించి గోశాలను ప్రారంభించారు. గోశాల నిర్వాహకులు వెంకటస్వామి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు చేరువ చేయడమే భాగంగా ఇక్కడ గోశాలను ఏర్పాటు చేశామన్నారు. గో ఆధారిత ఎరువులు, కషాయాలను రైతులకు అందించడమే కాక రైతులకు వాటి తయారీకి అవసరమైన శిక్షణను కూడా ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

జమ్మలమడుగు : ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులకు ఏమైన సమస్యలుంటే తమకు ఫోన్ చేసి తెలిపితే వాటిని పరిష్కరిస్తామని ఆర్టీసీ డిపో మేనేజర్ పి.వి.ప్రవీణ్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ డిపో పరిధిలోని ప్రయాణికులు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు 9959225778 నంబర్‌కు ఫోన్ చేసి బస్సులకు సంబంధించిన రూట్లో ఏమైన సమస్యలుంటే తెలపాలన్నారు.

గృహోపకరణాలు దగ్ధం

ముద్దనూరు : మండలంలోని బొందలకుంట గ్రామంలో సోమవారం విద్యుత్ సరఫరాలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లలోని గృహోపకరణాలు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు, విద్యుత్ బోర్డు, స్విచ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : పట్టణంలోని నగరిగుట్టలో ఉన్న చర్చిలో సోమవారం దైవసేవకులకు, కుటుంబీకులకు పారిశ్రామిక వేత్త కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, సీఎస్ చర్చి ఫాదర్లు పాల్గొని వారి చేతుల మీదుగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

అన్నదానం

పులివెందుల టౌన్ : పట్టణంలోని కచేరిరోడ్డులోని శ్రీవీరనారాయణస్వామి అంధుల ఆశ్రమంలో మంజుల ప్రమీల మొదటి వర్ధంతి సందర్భంగా సోమవారం భర్త వైఎస్సార్‌సీపీ నాయకులు కుళ్లాయప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బియ్యం మిల్లు తనిఖీ

ముద్దనూరు : మండలంలోని యామవరం గ్రామ పరిధిలోని బియ్యం మిల్లును జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లులో వున్న నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీ నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వారు తెలిపారు.

నేత్రదానం

పులివెందుల టౌన్ : పట్టణం కడపరోడ్డులోని కాంబోజి రామలక్షుమ్మ సోమవారం మరణించడంతో ఆమె కుమారులు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో వారు ఆమె కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు రాజు తెలిపారు. 7093 204537 ఫోన్‌నంబరుకు సమాచారం ఇవ్వడం వల్ల మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన వారమవుతామన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆడుదాం ఆంధ్రకు సంబంధించిన క్రీడా సామగ్రిని జడ్పీటీసీ బాలయ్య, మండల ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డిలు గ్రామ సచివాలయ ఉద్యోగులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో అందించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలంటూ పిలుపునిచ్చారు.

నేడు అగస్త్యేశ్వరునికి భస్మ హారతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా అగస్త్యేశ్వరస్వామికి విశేషంగా ఉజ్జయిని మహాకాళేశ్వరునికి చేసే విధంగా సాయంత్రం 6 గంటలకు భస్మ హారతి ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి సోమవారం తెలిపారు.

శైవక్షేత్రాలలో పోటెత్తిన భక్తులు

- కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు



వీఎన్‌పల్లె : సంగమేశ్వరాలయం ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

పులివెందుల టౌన్ : కార్తీక మాసోత్సవాలలో భాగంగా చివరి కార్తీక సోమవారం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున 2 గంటల నుంచి భక్తులు ఆలయాలకు వచ్చి కార్తీక దీపాలు వెలిగించారు. శివుడిని స్మరించుకుంటూ ఆలయాలలో ప్రదక్షిణలు నిర్వహించి బిల్వార్చన, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీమిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారిశాలలోని నగరేశ్వరస్వామి, అలాగే ఉమామహేశ్వరస్వామి(బసవన్నకట్ట), నామాలగుండు, పంచలింగాల కోన, గుండాలయ కోన, మోట్నూంతలపల్లె స్వయంబు గవేశ్వరస్వామి తదితర శైవ క్షేత్రాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట–బుగ్గలేటిపల్లి సమీపంలో వెలసిన అక్కదేవతల ఆలయం వద్ద కార్తీక మాసం నాలుగో వారం సందర్భంగా ఘనంగా శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని బుగ్గ అగ్రహారం సమీపంలోని మల్లేశ్వరుడిరి సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేష్ రామాంజులరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వేంపలెలో..

వేముల : మండలంలోని నల్లచెరువుపల్లె గ్రామ సమీపాన మోపూరికొండపై వెలసిన శ్రీ భైరవేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. అభిషేకాలు భక్తులు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ రామిరెడ్డి రామసిద్ధారెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులకు అన్నదానం నిర్వహించారు. సీఐ గోవిందరెడ్డి, ఎస్ఐ ధనుంజయుడులు పర్యవేక్షించారు. భైరవేశ్వరస్వామిని పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకుడు రామలింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజారెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పలు శివాలయాలలో స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివ పార్వతులను, వినాయకుని, నంది వాహనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. పుష్పగిరి సమీపంలోని చింతలపత్తూరులోని ఇంద్రనాథేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. వల్లూరులోని శ్రీ భవానీ శంకర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారికి, శ్రీ చక్రానికి కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్దపుత్త, పెద్ద లేబాక, అంబవరం, పైడికాలువ తదితర గ్రామాలలోని శివాలయాలలో ఈశ్వరునికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకాలను చేసి భక్తి శ్రద్దలతో కొలిచారు. వినాయకునికి, పార్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి పలు ఆలయాలలో భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని సంగమేశ్వరాలయం శివనామస్మరణతో మారుమోగింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పాపాఘ్ని నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ముగ్గులు వేసి కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ చైర్మన్ నరెడ్డి శివాంజనేయరెడ్డి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి సంగమేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. పలువురు ప్రముఖులు సంగమేశ్వరుని దర్శించుకుని పూజలు జరిపించారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలోని శ్రీ బాలమల్లేశ్వర కోన(బాలప్పకోన), నీలమల్లేశ్వర కోన పలు ఆలయాల్లో మూడవ కార్తీక సోమవారం భక్తులు అభిషేకాలతో పాటు దీపారాధనలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వేంపల్లెలో..

వేంపల్లె : పాపాఘ్ని నది ఒడ్డున ఉన్న దుర్గా గవిమల్లేశ్వరస్వామి ఆలయం, పాతపేటలోని భవానీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయాల వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. గవిమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాతపేటలో ఉత్సవ మూర్తులను ఊరేగించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : ప్రముఖ శైవక్షేత్రమైన కన్యతీర్థంలో కోటి దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం ముందు ఉన్న ధ్వజస్తంభం వద్ద భక్తులు దీపాలు వెలిగించారు. పట్టణంలోని గ్రంథే సోమనాథ ఆలయం, పెన్నానది ఒడ్డున ఉన్న జంబులింగేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : కార్తీక మాసంలో చివరి సోమవారం మండలంలోని అన్ని శివాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున నుంచి అభిషేకాల కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని పార్నపల్లె కోనమల్లేశ్వర స్వామి ఆలయంలో వందలాదిమంది భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. అలాగే శివపార్వతుల కల్యాణోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని లింగాల, బోనాల, ఇప్పట్ల, మురారిచింతల, కర్నపాపయ్యపల్లె, వెలిదండ్ల, అక్కులగారిపల్లె, దొండ్లవాడు తదితర గ్రామాలలోని శివాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ నిర్వాహకులు శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించి సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఉప్పరపల్లెలో ఉన్న శివాలయంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్టాండ్ సమీపంలో ఉన్న శివాలయం, శివాలపల్లెలో ఉన్న కాశీవిశ్వనాథ ఆలయం, రామనపల్లెలోని శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపేట, బలిసింగాయపల్లి, కై లాసగిరి కోనలో ప్రత్యేక పూజలు జరిగాయి.



పులివెందుల : ప్రత్యేక అలంకరణలో మిట్టమల్లేశ్వరుడు



వేములలో అలరించిన కోలాటం



బాలప్పకోనలో ప్రత్యేక పూజలు అందుకుంటున్న శివుడు



వేంపల్లె : ప్రత్యేక అలంకరణలో దుర్గా గవిమల్లేశ్వరుడు



లింగాలలో కార్తీకదీపాలు వెలిగిస్తున్న మహిళలు



వలూరు : శ్రీ ఇంద్రనాథేశ్వరస్వామి

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

వేముల : మండలంలోని నల్లచెరువుపల్లె గ్రామ సమీంలో భైరవేశ్వరస్వామి ఆలయం వద్ద కార్తీక చివరి సోమవారం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీలను పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ ఆనంద్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈపోటీలలో గుంటూరు జిల్లా తాడేపల్లెకు చెందిన జశ్వంత్‌రెడ్డి ఎద్దులు 2866 అడుగులు లాగి మొదటి స్థానంలో, నంద్యాల జిల్లా పీఆర్‌పల్లెకు చెందిన నాగయ్య ఎద్దులు 2603 అడుగులు లాగి రెండవ స్థానంలో, అనంతపురం జిల్లా గార్లదిన్నెకు చెందిన రామాంజనేయులు ఎద్దులు 2582 అడుగులు లాగి మూడవ స్థానంలో, బాపట్ల జిల్లా పావులూరుకు చెందిన వీరాస్వామి ఎద్దులు 2509 అడుగులు లాగి నాల్గవ స్థానంలో, కర్నులు జిల్లా పందికొన్నకు చెందిన సుందరప్ప ఎద్దులు 2387 అడుగులు లాగి ఐదవ స్థానంలోను, నంద్యాల జిల్లా కొత్తకోటకు చెందిన డాక్టర్ గురునాథ్ ఎద్దులు 2378 అడుగులు లాగి ఆరవస్థానంలో, కడప జిల్లా కమలాపురానికి చెందిన తోటకుమారి ఎద్దులు 2222 అడుగులు లాగి ఏడవస్థానంలో నిలిచాయి. వీరికి మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ, 6వ, 7వ స్థానాలకు రూ.80వేలు, రూ.60వేలు, రూ. 40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు చొప్పున బహుమతులను ప్రధానం చేశారు. మిగిలిన ఎద్దులకు రూ.5వేలు చొప్పున కన్సల్‌టేషన్ బహుమతులను అందజేశారు.

క్రైస్తవులు అన్ని విధాలుగా ఎదగాలి

కమలాపురం : క్రైస్తవ సోదర సోదరీమణులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలుగా ఎదగాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం రాత్రి క్రాస్ రోడ్డు సమీపంలోని షిలోహు ప్రార్ధన మందిరంలో కమలాపురం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమైక్య క్రిస్మస్ సెలబ్రేషన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా క్రిస్మస్ కేక్‌కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ బరియల్ గ్రౌండ్‌కు నా వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అది కూడా క్రిస్మస్ లోపే పూర్తి చేస్తానన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మీ కుటుంబ సభ్యుడిలాంటి వారని మీరంతా జగనన్నను తప్పక ఆశీర్వదించాలన్నారు. మరో విశిష్ట అతిథి ఇజ్రాయెల్ శాస్త్రి క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం పాస్టర్ల సంఘం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో అన్ని చర్చిల పాస్టర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గాయత్రి

వేంపల్లె : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా వైఎస్ఆర్‌సీపీ పాలన సాగిస్తోందని అర్హులందరికీ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని వేంపల్లె మండల కన్వీనర్, డైరెక్టర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీ గాయత్రిలు తెలిపారు. సోమవారం వారు వేంపల్లె 6వ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. 6వ సచివాలయం పరిధిలో రూ.18.08 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ మల్లికార్జునరెడ్డి, జిల్లా యువన కార్యదర్శి కసిరెడ్డి ఆదిరెడ్డి, సచివాలయ కన్వీనర్ సునీల్, నాగేష్, సచివాలయ కో ఆర్డినేటర సుదర్శన్‌రెడ్డి, పార్టీ నాయకులు ఎస్సీసెల్ కన్వీనర్ జయరాములు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల వేతనాలు చెల్లించాలి

కడప సెవెన్‌రోడ్స్ : ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న క్లాప్ డ్రైవర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ కోరారు. సోమవారం జేసీ గణేష్‌కుమార్‌కు ఈ మేరకు విన్నవించారు. క్లాప్ డ్రైవర్లకు వేతనాలు ఇవ్వాలన్న ఆలోచనే మున్సిపల్ కమిషనర్‌కు లేదని ఆరోపించారు. కార్మికులు అడుగుతున్నా కమిషనర్ పట్టించుకోవడం లేదని తెలిపారు. అప్పులు చేసి జీవనాన్ని కొనసాగించడం డ్రైవర్లకు కష్టతరంగా మారిందని చెప్పారు. కమిషనర్ లేదా రెడ్డి ఏజెన్సీ వేతనాలు ఇవ్వాలని కోరారు. తాను కమిషనర్‌తో మాట్లాడి వేతనాలు అందించేలా చూస్తానన్నారు.

వైభవంగా చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలో చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి ప్రారంభమైన ఈ ఉత్సవాలు సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. భక్తులు చౌడేశ్వరిదేవి జ్యోతిని తలపై ఉంచుకుని మంగళవాయిద్యాలకు లయబద్ధంగా నృత్యం చేస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో స్మరించారు. పలు చౌడేశ్వరిదేవి ఆలయాల్లో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవాంగ పేటలోని జ్యోతి మండపం నుంచి 6 జ్యోతులను వెలిగించి ఉత్సవాలను చేశారు. విజయనగరం వీధి, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఉత్సవమూర్తిని, జ్యోతులను వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం, దేవాంగ కల్యాణ మండప అధ్యక్షుడు చంద్రశేఖర సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, శివ, లక్ష్మీనారాయణ, వీరప్రసాద్, గిద్దలూరు గంగాజలంధర్, వీరమోహన్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని రామేశ్వరం, వసంతపేట, శ్రీరాంనగర్, దొరసానిపల్లె తదితర ప్రాంతాల్లో చౌడేశ్వరిదేవి ఆలయాల్లో జ్యోతి ఉత్సవాలను నిర్వహించారు.

ఎల్‌హెచ్‌ఎస్ ఏర్పాటు చేయాలని వినతి



డీఆర్‌ఎంకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల(జమ్మలమడుగు) : ఎర్రగుంట్ల ప్రజల సౌకర్యార్థం పాత రైల్వేగేట్ స్థలంలో ఎల్‌హెచ్‌ఎస్(లిమిటెడ్ హైవే సబ్వే) నిర్మాణం చేపట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు గుంతకల్ డీఆర్‌ఎంకు వినతి పత్రం అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మాడిశెట్టి శివ మాట్లాడుతూ ఎల్‌హెచ్‌ఎస్ గేట్ నిర్మాణం కోసం ఇప్పటికే ఎమ్మెల్యే మూలె సుధీర్ రెడ్డి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సబ్వే నిర్మాణం కోసం అయ్యే ఖర్చులో ఎంపీ నిధుల కింద 50 శాతం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు. అధికారులు పాత గేట్ స్థలం గేటు నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అశోక్, కిరణ్, సుమంత్, బాషా తదితరులు పాల్గొన్నారు

వైభవంగా గురుకుంట తిరుణాల



తిరుణాలలో పాల్గొన్న ప్రజల

సింహాద్రిపురం : మండలంలోని గురిజాల సమీపంలో గురుకుంట తిరుణాల సోమవారం వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసంలో చివరి శ్రావణ సోమవారం నిర్వహిస్తారు. ఈ తిరుణాలలో కోలాటం ఆకట్టుకుంది. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రోషన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

టీకాలతో పెరగనున్న వ్యాధినిరోధక శక్తి

ప్రొద్దుటూరు క్రైం : పిల్లలకు టీకాలు వేయించడం వల్ల వారిలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ ఆలీ తెలిపారు. కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నమరాజుపల్లె, గోపవరం, ఇందిరానగర్, హౌసింగ్ బోర్డు, ఆచార్ల కాలనీల్లో నిర్వహిస్తున్న మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతున్న ఐదేళ్ల లోపు పిల్లలకు టీకాలను తప్పకుండా ఇప్పించాలన్నారు. ఏ కారణంతోనైనా టీకాలు వేయించని పిల్లలను గుర్తించి వారికి టీకాలు వేయించాలని సూచించారు. సరైన సమయంలో చిన్నారులకు టీకాలను ఇప్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ బీపీ వరప్రసాద్, చంద్రకళ, సీహెచ్‌ఓ బేబీ, ఆరోగ్య కార్యకర్తలు యశోద, జ్యోతి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 12వ పీఆర్సీ కమిషన్ వెంటనే బాధ్యతలు చేపట్టాలని కోరారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అధిక ప్రాధాన్యత లభించిందని ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం అయినందున మండల వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని కులాల వారిగా చేతివృత్తుల వారికి ఇస్త్రీ పెట్టెలు, డప్పులు, పనిముట్లు అందజేసి చేతులు దులుపుకునే వారన్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా వారికి ఉన్నతస్థాయి పదవులు కల్పించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54 చైర్మన్ పదవులు, 600 వందల డైరెక్టర్ల పదవులు ఇచ్చి వారిని గౌరవించారన్నారు. మండలంలో జరిగిన బస్సుయాత్రను విజయవంతం చేసినందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2024లో జరిగే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ సురేష్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, వైయస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, చల్లా వెంకటసుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ వారిస్, హస్ర త్, ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, అబ్దుల్‌రబ్, సాదుకిషోర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి కోరారు. సోమవారం వద్దిరాల గ్రామంలో ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశారన్నారు. అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. చంద్రబాబునాయుడు నిధులు అన్నింటిని కార్యకర్తలకు మాత్రమే దోచి పెట్టాడన్నారు. చంద్రబాబునాయుడు మరోసారి ప్రజలను మోసగించేందుకు వస్తున్నాడని ఆయన మాటలు విని మోసపోవద్దని ఆయన హితవు పలికారు. జగనన్న పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహాలక్ష్మీ, సర్పంచ్ జయశ్రీ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, సింగిల్‌విండో గుర్విరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లో గ్యాంగ్ విష ప్రచారాలను తిప్పికొట్టాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు

బద్వేలు అర్బన్ : పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ విష ప్రచారాలు, ఎల్లో మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ కె.సురేష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నెల్లూరు రోడ్డులోని ఎస్ఆర్ఎస్‌బీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలతో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధన కోసం పుట్టిందే వైఎస్సార్‌సీపీ అన్నారు.

ఏళ్ల తరబడి ప్రజల మధ్య తిరిగి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ ఇచ్చిన హామీల తోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేశారన్నారు. దీన్ని ఓర్వలేని టీడీపీ నాయకులు, వారికి అండగా నిలిచిన ఎల్లోమీడియా దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. వాటన్నింటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ప్రతినిధులపై ఉందన్నారు. అలానే సంక్షేమాభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

కీలకపాత్ర పోషించాలి

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా ప్రతినిధులు కీలకపాత్ర పోషించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు.

తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ వివేకానందరెడ్డి, కో కన్వీనర్ నిశాంత్, నియోజకవర్గ కన్వీనర్ వరకుమార్, ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.